## డిఆర్‌డిఓ చైర్మన్‌ను కలిసిన వెన్నపూస రమాకాంత్‌రెడ్డి



డిఆర్‌డిఓ చైర్మన్‌తో వెన్న పూస రమాకాంత్‌రెడ్డి

రాప్తాడు, మార్చి 22 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాకు విచ్చే సిన డి.ఆర్.డి.ఓ చైర్మన్, నేషనల్ సెక్యూ రిటీ సలహాదారు డాక్టర్ సతీష్ రెడ్డిని ఎస్‌విఐటి మేనేజింగ్ డైరెక్టర్ వెన్నపూస రమాకాంత్ రెడ్డి మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఓ చైర్మన్ సతీష్‌రెడ్డితో మాట్లా డుతూ.. భవిష్యత్తులో ఎస్‌విఐటి కాలేజ్‌ను సందర్శించి విద్యార్థులకు మోటివేషన్ క్లాసు ఇవ్వాలని అభ్యర్థించారు. దానికి అయన సానుకూలంగా స్పందించారు.

## నేటి ఎమ్మెల్యే కందికుంట పర్యటన వివరాలు

నంబులపూలకుంట, మార్చి 22 ప్రభాతవార్త

కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ నేటి(సోమవారం) పర్యటన వివరాలను ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం విడుదల చేసింది. ఉదయం 9 గంటలకు మరికమ్మదిన్నె గ్రామంలో అన్నదాత సుఖీ భవ - ఇంటింటికి ప్రచారం కార్యక్రమంలో పాల్గొంటారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని అందిస్తున్న పథకాల గురించి ప్రతి రైతుకు స్పష్టమైన అవగాహన కల్పించడం ఈ ప్రచార కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా తెలియజేశారు. కావున నంబులపూలకుంట మండల తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ కూటమి పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## గ్రంధాలయం ఆకస్మిక తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా గ్రంధా లయ శాఖ కార్యదర్శి కమ్మన్న

బుక్కరాయసముద్రం మార్చి 22 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం లోని గ్రంధాలయంను ఆదివా రం అనంతపురం జిల్లా గ్రంధాలయ సంస్థ శాఖ కార్యదర్శి కమ్మన్న ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. అనంతరం ఆయన మాట్లడుతూ గ్రంధాలయ పన్ను వసూలుకు కృషిచే యాలని సంబందిత గ్రంధాలయశాఖ అధికారి విజయభాస్కర్ ను ఆదేశించి నిరుద్యోగి యువతి యువకులకు పోటీ పరీక్షలకు కావలసిన మెటీరియల్ అందు బాటులో ఉందా, వాటితోపాటు చదవరులకు కావలసిన పుస్తకాలు సౌకర్యాలగురించి అడిగి తెలుసుకున్నారు.

## . ఉదిరిపికొండలో బీజేపీ కార్యకర్తల గ్రామ కమిటీ సమావేశం



బిజెపి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షులు.

కూడేరు, మార్చి 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఉదిరిపికొండ గ్రామంలో ఆదివారం బిజెపి గ్రామ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యకర్తల సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో జల్లిపల్లి గ్రామానికిచెందిన వడ్డే రామాంజనేయులు సిపిఐ పార్టీ నుండి బీజేపీలోకి చేరడం జరిగింది. ఆయనను పార్టీ కండువా కప్పి వేసి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, ఈశ్వర ప్రసాద్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కొరకోడు కె రామాంజనేయులు, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బోయ గోపాల్, కిసాన్ మోర్చా కార్యదర్శి బిజెపి సోషల్ మీడియా కూడేరు మండల ఇన్చార్జ ఎర్రిస్వామి పాల్గొనడం జరిగింది.

## భక్తులతో పోటెత్తిన సుంకులమ్మ, పెద్దమ్మతల్లి ఆలయాలు



సుంకులమ్మతల్లికి పూజలు నిర్వహించిన దృశ్యం



పెద్దమ్మతల్లికి పూజలు నిర్వహించిన దృశ్యం



. పెద్దమ్మతల్లి దర్శనానికి వచ్చిన భక్తులు

తాడిపత్రిఅర్బన్, మార్చి 22 ప్రభాతవార్త

ఉగాది ఉత్సవాల్లో భాగంగా పారవేట ఉత్సవం సందర్భంగా ఆదివారం తాడిపత్రి పట్టణంలోని సుంకులమ్మతల్లి, పెద్దమ్మతల్లి ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. పెద్దఎత్తున భక్తులు ఆయా ఆలయాలకు చేరుకుని అమ్మవారిని దర్శించుకుని బియ్యం బేడలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు భక్తులు అమ్మవారికి కోళ్లు, పొట్టేళ్లను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో ఆయా ఆలయాల పరిసరాలు కిక్కిరిసిపోయాయి. అనంతరం హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆయా ఆలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సమాజంలో తండ్రి పాత్ర ఎంతో విశిష్టత ఉంది




ప్రవచనం చేస్తున్న డాక్టర్ ప్రఫుల్ల

అనంతపురం కల్చరల్, మార్చి 22 ప్రభాతవార్త

ఇతిహాసాలై అయినా శ్రీ రామాయణలో తండ్రికి ఎంతో విశిష్టత కల్పించారు అని విశ్రాంత సంస్కృత ఉపన్యాసకులు డాక్టర్ ప్రఫుల్ల పేర్కొన్నారు. శారదానగర్‌లోని శ్రీ శృంగేరి శంకరమఠంలో రామాయణాంతర్గత అయోధ్యకాండ ప్రవచన 3వ రోజు అయోధ్యకాండకు వెళ్లే ముందు అయోధ్యలో రామునితో కైకే తండ్రి తల్లి యొక్క బాధ్యతలను గొప్పతనాన్ని వివరించి చెప్పారు. తండ్రి దశరథ మహారాజు యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ ప్రజల పట్ల రాజు ఎలా మెలగాలి, తల్లి యొక్క విశిష్టతను వివరించారు. వనవాసానికి వెళుతున్న సీతా రామలక్ష్మణులతో తల్లిదండ్రుల యొక్క ఆవేదనలు కళ్ళకు కట్టినట్టుగా వివరించారు.

## గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో గంగమ్మతల్లి

తాడిపత్రిఅర్బన్, మార్చి 22 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం చుక్కలూరు గ్రామంలో వెలసిన గంగమ్మతల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉగాది పర్వదినం వేడుకల్లో భాగంగా పెద్దఎత్తున భక్తులు తరలిచ్చి గంగమ్మతల్లిని దర్శించుకున్నారు. ఉదయం అర్చకులు మురళీకృష్ణ అమ్మవారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి అనంతరం అమ్మవారిని పట్టువస్త్రంతో పాటు వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీచక్ర కుంకుమార్చనలు, మహామంగళహారతి, తదితర పూజలను ఘనంగా నిర్వహించారు. భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. తరలివచ్చిన భక్తులతో ఆలయం వద్ద పండుగవాతావరణం నెలకొంది. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## పెద్దమ్మతల్లి వెండి ఆభరణాలు చోరీకి గురయ్యాయని ఫిర్యాదు



వివరాలు తెలుసుకుంటున్న ఎస్ఐ

పుట్లూరు, మార్చి 22 ప్రభాతవార్త

పుట్లూరు మండలం కుమ్మనమల గ్రామంలో ఉన్న పెద్దమ్మతల్లి వెండి ఆభరణాలు చోరీకి గురయ్యాయని ఆలయ అర్చకులు సజ్జలదిన్నె కుమ్మర గుండయ్యతో గ్రామస్తులు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా వున్నాయి. శనివారం సాయంత్రం పెద్దమ్మగుడిని శుభ్రం చేసి అమ్మవారిని దాతలు తయారు చేయించిన వెండి ఆభరణాలతో అలంకరించి ఇళ్లకు వెళ్లిపోయారు. ఆదివారం ఉదయం గుండయ్య అన్న కోడలు సజ్జలదిన్నె కుమ్మర లక్ష్మీదేవి పూజలు నిర్వహించడానికి పెద్దమ్మగుడి వద్దకు వచ్చి చూడగా పెద్దమ్మతల్లికి అలంకరించిన వెండి ఆభరణములు కనబడుకపోవడంతో గుండయ్యకు వచ్చి విషయం తెలిపింది. వెంటనే గుండయ్య, కుమ్మనమల గ్రామస్తులు కలిసి వచ్చి చూడగా పెద్దమ్మతల్లికి అలంకరించిన వెండి ఆభరణములు కనబడలేదు. గుర్తుతెలియని వ్యక్తులు పెద్దమ్మతల్లి వెండి ఆభరణములు దొంగలించారని గుర్తించి దొంగలించిన 64 తులాల వెండి ఆభరణాల విలువ దాదాపు 67 వేల రూపాయలు ఉంటుందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్ఐ సురేంద్రబాబు తెలిపారు.

## తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ బిఎల్‌ఏ-Iగా ఆంజనేయులు



ఆంజనేయులు

తాడిపత్రిటౌన్, మార్చి 22 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులును స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ బిఎల్‌ఏ-1గా నియమించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సూచన మేరకు మైదుకూరు ఆంజనేయులును తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ బిఎల్‌ఏ-1గా ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ నియమించారు.

## ఎపిసిపి ఎస్‌ఈఏ అనంతపురం జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక

అనంతపురం న్యూటౌన్, మార్చి 22 ప్రభాతవార్త

స్థానిక జిల్లా కేంద్రంలోని ఉపాధ్యాయ భవనంలో ఆంధ్రప్ర దేశ్ సిపిఎస్ ఉద్యోగుల సంఘా నికి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈ కార్యక్ర మం లో ఎపిసిపి ఎస్‌ఈఏ వ్యవస్థా పక అధ్యక్షులు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పాలేల రామాంజనేయులు యాదవ్, ఎన్నికల పరిశీలన అధికారి గా రాంభూపాల్ రెడ్డి పాల్గొన్నారు. అందులో భాగంగా జిల్లా గౌరవ అధ్యక్షులుగా మురళీకృష్ణ గౌరవ సలహాదారుగా జి ప్రభాకర్, జిల్లా అధ్యక్ష లుగా పి.జగదీష్, అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎం.రవికుమార్, సహాధ్యక్ష లుగా ఎమ్.కె.వరప్రసాద్, జిల్లా కోశాధికారి కె.గోపాల్ నాయక్, సహ కార్యదర్శిగా శర్మాస్ సాబ్, మహిళా అధ్యక్షురాలుగా వి.అర్చన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా వి.కళ్యాణ్, వై.రామన్న, లక్ష్మణ్, కే.నాగరాజు, వీరిని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు సంఘ బాధ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జగదీష్, రవికుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ప్రభాకర్ ఇతర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ..ఈ రాష్ట్రంలో సి.పి.యస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల గురించి ప్రస్తావించారు. రాబోయే రోజులలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానాన్ని అంతం చేసేంతవరకు మా పోరాటాన్ని కొనసాగిస్తామని సంఘ సభ్యులు ముక్తకంఠంలో నినదించారు. అనంతరం మే డే కార్మిక దినోత్సవ పురస్కరిం చుకుని కడప జిల్లాలో నిర్వహించ తలపెట్టిన ఎపి సిపిఎస్‌ఈఏ మహా సంకల్ప గర్జన గోడపత్రికను ఆవిష్కరించారు. కడపలో జరగనున్న సిపిఎస్ ఉద్యోగుల మహాసంకల్ప గర్జనకు వేలాదిగా సిపిఎస్ ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని సంఘ నాయకులు కోరారు.




నూతన కార్యవర్గ సభ్యులు

## అనంతలో అర్ధరాత్రి అలజడి

### యువకుడి దారుణ హత్య - ఆర్టీసీ బస్టాండులో ఘటన - ఏడాది కిందటే పగ - మద్యం మత్తు లో ఘర్షణ - మట్టుపెట్టిన స్నేహితులు




మృతుడు అశ్వర్థ నాయుడు ఫైల్ ఫోటో



మార్చురీలో ఉన్న యువకుడి మృతదేహం



మార్చురీ వద్ద గుమిగూడిన బాధితులు



హత్య జరిగిన తీరును మీడియాకు తెలుపుతున్న సీఐ

అనంతపురం క్రైమ్ మార్చి 22, ప్రభాతవార్త

పాత కక్షయలు మనసులో పెట్టుకొన్న తోటి స్నేహితులు ఓ యువకుణ్ణి కిరతకంగా కొట్టి చంపారు. మద్యం సేవించిన మత్తుకు తోడుగా ఎప్పుడో జరిగిన సంఘటన ఆధారంగా పెంచుకున్న మనస్పర్థలు ఆ యువకుడి ప్రాణాలు బలిగొన్నాయి. ఈ ఘటన శనివారం అర్ధరాత్రి సుమారు ఒంటి గంట ప్రాంతంలో జరిగింది. అయితే హత్య ఉదంతం శనివారం వెలుగులోకి రావడంతో నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. సరిగ్గా కిందట జరిగిన సంఘటనలో పగ పెంచుకున్న తోటి స్నేహితులు మట్టుపెట్టారు. వివరాల మేరకు...ఆత్మకూరు మండలం, మదిగుబ్బ గ్రామానికి చెందిన బాలరాజు కుమారుడు అశ్వర్థ నాయుడు (23) బెంగళూరులోని గీతం కళాశాలలో చదువుకున్నాడు. అక్కడ తనతోపాటు చదువుకున్న తన తోటి మిత్రులతో కలిసి కొన్నాళ్ళు విద్యానభ్యసించాడు. ఆ తరువాత హైదరాబాద్ లో ప్రైవేట్ జాబ్ చేసుకుంటూ స్థిరపడ్డాడు. అయితే ఉగాది పండుగకు వచ్చి హైదరాబాద్ కు తిరుగు పయనం అయ్యాడు. స్థానిక రైల్వేస్టేషన్ నుండి బస్టాండు వైపు వస్తున్న అశ్వర్థ నాయుడుకు గతంలో తనతో కలిసి చదువుకున్న పాత మిత్రులు తారస పడ్డారు. అయితే అప్పటికే పూటుగా మద్యం సేవించి వున్న వారు మత్తులో గొడవకు దిగారు. వారి మధ్య మాటలు పెరిగి పిడిగుద్దులు వరకు దారితీసింది. పరస్పర తోపులాట ఘర్షణ జరిగింది. దీంతో హుమ యున్ అలియాస్ బన్నీ అక్కడే వున్న పదునైన టైల్స్ ముక్కతో అశ్వర్థ నాయుడు ఎదపైన పొడవడంతో అక్కడే కుప్పకూలిపోయాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు కొన ఊపిరితో వున్న బాధితుణ్ణి వైద్యం కోసం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. ఇది తెలుసుకున్న మృతుని తల్లిదండ్రులు విగత జీవిగా మార్చురీలో పడివున్న కుమారుడి మృతదేహంపై పడి బోరున విలపించారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు త్రీ టౌన్ సీఐ రాజేంద్రనాథ్ తెలిపారు.

